# కాలమిచ్చిన తీర్పు

కామినేని కృష్ణకుమారి

అది నగరంలో ఒకానొక డిగ్రీ కళాశాల.
ఆ కళాశాల ఆ రోజు మూగబోయింది.

అమ్మాయిలూ, అబ్బాయిలూ అందరి వదనాలూ విషాదంతో నిండి ఉన్నాయి.

కారణం... పల్లెలో చదువు ముగించుకుని ఎన్నో కలలూ, కోరికలతో పట్నంవచ్చి డిగ్రీ కోర్సులో చేరిన ఓ విద్యార్థిని వారం తిరక్కుండానే ఆత్మహత్య చేసుకుంది.

శవాన్ని స్ట్రెచర్ మీద పడుకోబెట్టారు.

ఆ శవం చుట్టూ ఫస్టియర్ విద్యార్థినీ, విద్యార్థులు, దూరంగా సీనియర్స్.

అందరి మొహాలూ కందగడ్డల్లా ఉన్నాయి... ఆవేశాలతో వారి గుండెలు ఎగసెగసి పడుతున్నాయి.

పట్టలేని కోపం, బాధని బిగపట్టుకుని ఒకరితో ఒకరు మాట్లాడుకోవటం లేదు. వారికళ్ళు ప్రిన్సిపాల్ రాకకై ఎదురు చూస్తున్నాయి.

వారిలోని కోపావేశాలు చెమట బిందువుల రూపంలో వారి ముఖాలనుండి కారి వారి గుండెల్లో రగులుకున్న మంటని తెలియజేస్తున్నాయి.

బూట్లసవ్వడికి అంతా ఒక్కసారి అటు చూశారు.

ప్రిన్సిపాల్ ఆనందరావు హుందాగా నడిచి వచ్చి ముందు నిలబడ్డ స్టూడెంట్సు వైపు ప్రశ్నార్థకంగా, ఆశ్చర్యంగా చూస్తూ 'ఏమిటిలా వచ్చారు?' అన్నాడు.

నిశ్శబ్దంగా అందరూ శవం ఉన్న స్ట్రెచర్ ఆయన ముందుకు తోశారు.

"ఇదేమిటీ?" అన్నాడు ఆనందరావ్ కంగారుగా.

శవంపై కప్పి ఉన్న గుడ్డతీసి "ఇది పావని శవం సార్" అన్నాడో విద్యార్థి.

"అర్ధరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్థునుండి దూకి ఆత్మహత్య చేసుకుంది సార్" అంది ఇంకో విద్యార్థిని.

"హత్య చేయబడింది. ఆత్మహత్య అనరుదీన్ని" మరో విద్యార్థి అరిచినట్లుగా అన్నాడు.

వారి మాటలు వింటూనే స్థాణువులా నిలబడిపోయిన ప్రిన్సిపాల్ నోట మాటరాక పిచ్చివాడిలా వారివైపు చూసి గబగబా తన గదిలోకి వెళ్ళి కుర్చీలో కూలబడిపోయాడు అప్పటికే లెక్చరర్లంతా అక్కడికి చేరి పోయారు.

స్టూడెంట్సంతా లోపలికెళ్ళారు.

"ఎందుకిలా ఆత్మహత్య చేసుకుంది?"

ప్రిన్సిపాల్ నెమ్మదిగా అడిగిన ప్రశ్నకి ఫస్టియర్ బి.కాంలో చేరిన సరళ ముందుకొచ్చి...

"ఎందుకేమిటి సార్? కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థినీ, విద్యార్థుల్ని రాగింగ్ చేయడానికి కొన్ని హద్దులుంటాయి! మితిమీరి, హద్దులుదాటి రాగింగ్ చేసినప్పుడు ఆ అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంది?"

"రాజేష్ కోటీశ్వరుడి కొడుకే కావచ్చు. రెండేసేళ్ళు ఒకే క్లాసులో చదవనివ్వండి. మాకేం అవసరం లేదు. కానీ అతనూ అతని అనుచరులూ జూనియర్ల పట్ల ప్రవర్తించే ప్రవర్తనని అరికట్టలేక పోవడం నిజంగా ఈ కాలేజీకే అవమానం."

"కాలేజీ సిబ్బందికి గొప్పవాడి కొడుకన్న భయం ఉంటే ఉండుగాక. దానికి ఫలితంగా అమాయకుల్ని బలిచెయ్యడం అన్యాయం సార్."

"అసలేం జరిగిందో, ఎలా జరిగిందో నే చెప్తాను సార్?"

"నిన్న రాజేష్, అతని గ్యాంగ్ క్లాసురూమ్ తలుపువేసి పావనిని 'నువ్వు మా అందరికీ ముద్దు పెట్టాలి' అని బలవంతంగా పమిటలాగటం, ఒకరి తరువాత ఒకరుగా ముద్దులు పెట్టించుకుని నవ్వుతూ చప్పట్లు కొడుతూ వెళ్ళారు."

"దాంతో తెల్లవారు ఝాము పావని మేడపైనుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. రాత్రంతా ఆ అవమానంతో ఏడుస్తూనే ఉందని ఆమె రూమ్మేట్ చెప్పింది సార్."

"సార్! రాగింగ్ అనేది సరదాగా ఒక హద్దులో ఉండాలి. సీనియర్స్, జూనియర్స్‌ను వేళాకోళాలు చేసి జోక్స్‌వేసి పరిచయం చేసుకుని స్నేహితులవ్వాలి. అంతేకానీ ఇంత మితిమీరిన చేష్టలతో అధికార, అహంకార దర్పాలతో ఏడిపించి, అల్లరిపెట్టి అవమాన పర్చడం, రాగింగ్ అవదు సార్? అది దౌర్జన్యం, రౌడీయిజం, రాక్షసత్వం అవుతుంది. ఇలాంటి రాక్షస చర్యలవల్ల అవమానాన్ని భరించలేని సున్నిత మనస్కులు ఆత్మహత్యకు గురవుతున్నారు?"

"చాలామంది తల్లి, తండ్రులు ఎంతోకష్టపడి పిల్లల్ని చదివించుకుంటున్నారు. ఇలాంటి దురాగతాలకు బలైపోయిన పిల్లల తల్లిదండ్రుల కడుపులో రగిలేచిచ్చును ఎవరుఅర్థం చేసుకుంటారు సార్?"

"తల్లి దండ్రుల గుండెల్లో అలాంటి చిచ్చు పెట్టకుండా చూడవలసిన బాధ్యత ఎవరిది సార్?"

"మీ కాలేజీ విద్యార్థులు మీ వద్ద అణకువగా ఉండి చదువుకోవాలేగాని మీరే వాళ్ళకు అణిగి, మణిగి ఉంటే ఫలితమిదే సార్?"

ఒకరి తరువాత ఒకరు నిలబెట్టి అడుగుతోన్న ప్రశ్నలకు జవాబు చెప్పలేక కళ్ళు మూసుకుని కుర్చీ వెనక్కివాలి వింటోన్న ఆనందరావును చూసి విద్యార్థులకు ఏం చేయాలో తోచక...

"సారీ సార్ ఈసారయినా వారిపై తగిన చర్య తీసుకుని, ఇక ముందు ఇలాంటివి జరక్కుండా చేస్తారన్న ఆశతో మీ వద్దకి వచ్చాం సార్. వస్తాం."

అంటూ వెళ్ళిపోతోన్న విద్యార్థుల వైపు పిచ్చివాడిలా చూస్తూ ఉండిపోయాడు ఆనందరావు.

ఏదో తప్పుచేసినట్లుగా మనసు బాధపడుతోంది. స్టూడెంట్లు తన అసమర్థతను ఎత్తి చూపినప్పుడు అవమానంకన్నా బాధే ఎక్కువ కలిగింది ఆనందరావుకు. కాని తనేం చెయ్యగలడు?

లెక్చరర్లంతా తలొంచుకుని నిలబడి ఉన్నారు.


అందులో మోహన్ మాత్రం ముందుకు వచ్చి "సార్ ఇంత దురాగతం జరిగినా మనమంతా చూస్తూ ఊరుకోవలసిందేనా?" అన్నాడు ఆవేశంగా.

## అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

"మోహన్‌గారూ, ఒద్దు. ఒద్దు మీరు ఆవేశపడొద్దు. రాజేష్ ఈ కాలేజీ కమిటీ ఛైర్మన్ కొడుకు. ఆయన గొప్ప కోటీశ్వరుడు. పెద్ద పెద్ద నాయకుల పలుకు వలసిందే. వాడినేవిధంగానూ మందలించే అధికారం మనకు ఉండదు. కాలేజీకీ, స్టాఫ్‌కూ ఇలాంటి సంఘటనల వల్ల చెడ్డపేరొచ్చినా ఫర్వాలేదు. పెద్దవాళ్ళ పిల్లల్ని ... బాధగా అన్నాడు ఆనందరావు.

★ ★ ★

పావని తల్లితండ్రులు వచ్చారు. శోకసముద్రంలో



బడి ఉంది. అలాంటి విద్యార్థి లెక్చరర్లకీ, ప్రిన్సిపాల్‌కీ కూడా పక్కలో బల్లెంవంటివాడు. అలాంటి వాడికి కాలేజీ స్టాఫంతా గడగడలాడుతూ ఒదిగి ఉండ మాత్రం దండించే హక్కు ఎవరికీ లేదు. దుర్మార్గం రాజ్యాలేలుతున్నంత కాలం రాజేష్‌లాంటి రౌడీల చేతుల్లో పావుల్లా విద్యాసంస్థలు ఆడవలసిందే."

మునిగి ఉన్న వాళ్ళిద్దర్నీ కూర్చోమని, రాజేష్‌ను పిలిపించాడు ఆనందరావు.

చేతిలో సిగరెట్‌తో నిర్లక్ష్యంగా ప్రిన్సిపాల్ గదిలో

ప్రవేశించిన రాజేష్, ఆనందరావునీ, సిబ్బందినీ, పావని తల్లిదండ్రుల్నీ చూసి "నన్ను పిలిపించడంలోని మీ ఉద్దేశ్యమేమిటి? అర్ధరాత్రి హాస్టల్ బిల్డింగ్ మీదనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న పావని చావుకూ, నాకూ ఏమిటి సంబంధం? నేనేమన్నా ఆమెను పైనుండి కిందికి తోశానా?" అని వెటకారంగా అన్నాడు.

రాజేష్ నిర్లక్ష్య వైఖరికి, లెక్చరర్ మోహన్‌కు కోపం భగ్గున మండింది. "వారిరువురికీ క్షమాపణ చెప్పక ఏమిట్రా పేలుతున్నావ్?" ఈడ్చి ఛెళ్ళున చెంపదబ్బ కొట్టాడు.

"ఒరే మోహన్ నేనెవరనుకుంటున్నావురా? నన్నే కొడతావురా?" మీదికొస్తున్న రాజేష్‌ను మధ్యలోనే అడ్డుకుని ఫటాఫట్ నాలుగు తగిలించాడు మోహన్.

ఇంతలో అతని గ్యాంగ్ రానే వచ్చింది.

మోహన్ కాలర్ పట్టుకుని బయటకు ఈడ్చుకొచ్చి చావబాదుతూంటే లెక్చర్లంతా అడ్డంవెళ్ళి విడిపించారు.

ఆనందరావు పావని తలిదండ్రులకి రెండు చేతులు జోడిస్తూ "మీకు సంభవించిన ఈ కష్టానికి నేనెంతగానో బాధపడుతున్నాను. ఇంతటి దుఃఖాన్ని తట్టుకోగల శక్తిని మీకు ప్రసాదించమని నేనా భగవంతుణ్ణి వేడుకుంటున్నాను." అంటూ వారిని సాగనంపాడు.

★ ★ ★

రాజేష్ తండ్రి కోటేశ్వరరావు నుండి ఆనందరావుకు ఫోన్ వచ్చింది, అత్యవసర సమావేశం ఏర్పాటు– చేయమని...

రాజేష్‌గ్యాంగ్ క్షణాలమీద స్టేజ్‌మీద మైక్‌తోపాటు అన్ని ఏర్పాట్లూ చేసేశారు.

కారు గేట్లోకి రాగానే సిబ్బందంతా వినయంగా వెళ్ళి నమస్కరించి, సాదరంగా ఆహ్వానించి స్టేజీ మీద కూర్చోపెట్టారు.

కోటేశ్వరరావు మైకుముందు నిలబడి ఓసారి అమ్మాయిలవంక, అబ్బాయిల వంక చూసి "నాలుగు రోజులక్రితం ఈ కాలేజీలో పావని అనే అమ్మాయి రాత్రి హాస్టల్ బిల్డింగ్ మీదనుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. కాని ఎందుకు ఆత్మహత్య చేసుకుందో ఇక్కడున్న మీలో ఎవరికైనా తెలుసా?" అడిగాడు.

ఎవరూ బదులు చెప్పలేదు.

"రాగింగ్ జరిగినందుకే ఆత్మహత్య చేసుకుందని రాజేష్ ఒక్కడే అందుకు కారణమని మీరంతా నా కొడుకు మీద నింద మోపారు అవునా?"

మళ్ళీ మౌనం.

"అసలు రాగింగ్ అనేది ఎప్పుడు, ఎక్కడ ఎలా పుట్టిందో ఇక్కడున్న మీలో ఎవరికైనా తెలుసా? తెలియదు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క కాలేజీలోనూ, ఈ రాగింగ్ జరగడం సర్వసాధారణమైన విషయం.

ఈ కాలేజీలో సీనియర్స్ అంతా జూనియర్స్‌ను రాగింగ్ చేశారు. జూనియర్స్ అంతా ఆత్మహత్యలు చేసుకోలేదేం? ఒక్క పావనే ఎందుకు చేసుకుంది?

## అతితెలివి

"రేయ్! నాచేతిని గట్టిగా పట్టుకోలేకపోతే తప్పిపోగలవు..." అన్నాడు ఓ తండ్రి.

"అలానే, నువు కూడా నాచేతిని గట్టిగా పట్టుకో..."

"ఎందుకు...?"

"నువు తప్పిపోగలవు..." చెప్పాడు ఆ ఆరేళ్ళ కొడుకు.

-బి.వి.ఎస్.బాబు,
ఆఫీస్ఃడిఇఇ/ఆపరేషన్,
ఏపిఎస్ఇబి. తెనాలి-522 202.

ఆమె తల్లిదండ్రులను పిలిపించి అందరి ముందు రాజేష్‌ను క్షమాపణ చెప్పమన్న ఈ సిబ్బంది అంతర్యం ఏమిటి? చెప్పనందుకు మోహన్ అందర్లోను పట్టుకుని రాజేష్‌ను కొట్టడమేమిటీ?

మా హోదా, ఆస్తి, అంతస్థు అన్నీ విలువలేకుండా పోవడమేగా? మరి రాజేష్ తనకి అందరిలోనూ జరిగిన ఈ అవమానాన్ని భరించలేక రేపు ఆత్మహత్య చేసుకుంటే? అని నేను మీ అందర్నీ ప్రశ్నిస్తున్నాను.

ఇప్పుడు నా కొడుకు ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలంటే మోహన్ ఈ కాలేజీలో ఉండకూడదు. అందుకే అతన్ని డిస్మిస్ చేయిస్తున్నా" అంటూ ఆనందరావు వంక చూశారు.


అప్పటికే టైప్‌చేసి రెడీగా ఉంచిన కాగితం ఆనందరావు కోటేశ్వరరావు చేతికందించాడు.

లెక్చరర్ మోహన్ వచ్చి అందరి సమక్షంలో కోటేశ్వరరావు అందించిన ఊస్టింగ్ ఆర్డర్ తీసుకుని క్షణం కూడా నిలవక గబగబా నడిచి కాలేజీ గేటు దాటి వెళ్ళిపోయాడు.

★ ★ ★

లెక్చరర్లంతా మోహన్‌ని పలకరించేందుకు అతని ఇంటికి వెళ్ళారు.

"కలవారి కత్తికి రెండువైపులా పదునుంటుంది. ఎటునుండైనా నరుక్కురాగలరు. అనవసరంగా నీవు ఆవేశపడ్డావు. ఆ కాసేపు అక్కడ లేకపోయినా పోయేది. ఉన్న ఫళాన ఉద్యోగం ఊడగొట్టుకున్నావు. మా అందరికీ కూడా రోషావేశాలు ఉన్నాయి. భార్యా పిల్లల్ని పోషించే బాధ్యతలుండటంతో కామ్‌గా



కోగంటి విజయలక్ష్మి, ప్లాట్ నం.30, పాండురంగపురం, విశాఖపట్నం - 530 003.

ఊరుకుంటూ కాలం గడుపుకొస్తున్నాం." అంటూ అతని మీద సానుభూతి చూపించారు.

"మీరంతా నాదే తప్పన్నట్లుగా భావిస్తున్నారు. ఇంటివద్ద నాకూ ఇద్దరు చెల్లెళ్ళున్నారు. అమ్మా, నాన్నా ఉన్నారు. పావని తల్లిదండ్రులకు కలిగిన దుఃఖం దేనితో పోగొట్టగలమో చెప్పండి?"

"ఈ కాలేజీలో ధర్మం అణగారిపోయింది. అధర్మం రాజ్యమేలుతోంది! అలాంటిచోట పని చెయ్యటం నాకూ ఇష్టం లేదు. ఉద్యోగం పోయినందుకు కించిత్తుకూడా బాధలేదు. ఈ హైదరాబాద్ నగరంలో న్యాయం బ్రతికున్నచోట నేను మళ్ళీ ఉద్యోగం సంపాదించుకోగలను. ఆ మనోధైర్యం నా [illegible] అంటూ సాగనంపాడు.

ఈ సంఘటనతో స్టూడెంట్సంతా భయపడిపోయారు.

కొంతకాలం ఓపిక పడితే డిగ్రీ చేతికి వస్తుంది... అనవసరంగా ఏ గొడవజోలికీ పోవద్దని సీనియర్సూ... కొత్తగా వచ్చాం ఎవరేమిటో తెలీదు కనుక కామ్‌గా ఊరుకోవాలని జూనియర్సూ అనుకున్నారు.

క్లాసులు మొదలవడంతో అంతా చదువు గొడవలో పడిపోయారు.

★ ★ ★

మూడు నెలలు గడిచాయి.

ఆ రోజు రాజేష్‌కు యాక్సిడెంట్ అయిందన్న వార్త దావానలంలా కాలేజీ అంతా వ్యాపించింది. అతన్ని అభిమానించే వాళ్ళంతా ఆ రోజు కాలేజి బంద్ అని ప్రకటించారు.

జూనియర్స్ కొందరు పనిగట్టుకుని మోహన్‌ను కలిసి "సార్! మీ ఉసురు తగిలి ఉంటుంది. వాడికి యాక్సిడెంట్ అయ్యింది" అంటూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

"ఎదుటి మనిషి ఎటువంటి వాడైనా ఆపత్సమయంలో మనం హేళన చేయకూడదు! ఏ హాస్పిటల్లో ఉన్నాడో తెలుసుకుని పదండి అందరం వెళ్ళి చూసివద్దాం." అని మోహన్ నచ్చచెప్పి హాస్పిటల్‌కు వెళ్ళాడు.

రాజేష్ పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఇన్‌టెన్సివ్ కేర్ సెంటర్‌లో ఉండడంతో ఎవర్నీ లోనికి రానివ్వడంలేదు.

మూడోరోజు రాజేష్ కన్ను మూశాడు. అతని అంతిమ యాత్రకు కాలేజీ సిబ్బంది, స్టూడెంట్సు అంతా హాజరైనారు.

అంత్యక్రియల రోజున కాలేజీలోనే టెంట్‌వేసి కాలేజీ సిబ్బంది, స్టూడెంట్సు అందరికీ భోజనాలు పెట్టారు.

మరోరోజు అతని సంతాప సభ ఏర్పాటైంది.

అందరి మనసుల్లోనూ ఇప్పుడు పగ, ద్వేషం అనేవి లేవు. విషాదం నిండి ఉంది.

కోటేశ్వరరావు కారు వచ్చి ఆవరణలో ఆగింది. అందులో నుండి మోహన్‌కుడా దిగి బాధలో ఉన్న కోటేశ్వరరావును చెయ్యిపట్టి నడిపిస్తూ తీసుకువచ్చి వేదిక మీద కూర్చోబెట్టాడు.

ముందు ఆనందరావు, తరువాత లెక్చరర్లు ప్రసంగించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

తరువాత కోటేశ్వరరావులేచి మైకు ముందు నిలబడి... ఈ కాలేజీ సిబ్బందికి, నా ప్రియమైన విద్యార్థినీ విద్యార్థులకు నా నమస్సులు...

నేను కోటీశ్వరుణ్ణయినా నాకున్న డబ్బుతో రాజేష్‌కు ఆయుష్షు కొనలేకపోయాను. డబ్బుతో కొనలేనివీ, పొందలేనివీ కొన్నిఉన్నాయని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను.

కోమాలో నుండి రెండు నిముషాలు తెలివిలో కొచ్చిన రాజేష్ 'డాడీ పావని మరణించాక ఒక్కరోజు కూడా నేను మనశ్శాంతిగా నిద్రపోలేదు. ఆమె తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి ఉంటే కొంత శాంతి దొరికేదేమో? డబ్బు ఉన్న అహం నన్ను చెప్పనివ్వలేదు. మోహన్‌గారికి మళ్ళీ ఉద్యోగం ఇప్పించండి. రాగింగ్ అన్నది ఆ కాలేజీలో నాతోనే అంతమయ్యేలా చూడండి.' అని ఆఖరిశ్వాస వదిలాడు.

## కోరిక

"ఆపరేషన్‌కు ముందు ఆపరేషన్ థియేటర్లోంచి పేషంట్ అలా పారిపోతున్నాడేంటి?"

"ఆపరేషన్‌కు ముందు నీ ఆఖరికోర్కె ఏమిటని డాక్టరుగారు అడిగారట"

-కె.వి.మధుసూదనరావు,కాకినాడ.

మోహన్‌గారికి మళ్ళీ ఉద్యోగం ఇస్తున్నానంటూ ఆర్డర్ కాగితం అతనిచేతిలో ఉంచి కౌగిలించుకున్నారు.

చప్పట్లు మారుమ్రోగాయి.

రాజేష్‌గ్యాంగ్‌గా వ్యవహరించిన విద్యార్థులు వచ్చి "మీరందరి ముందు మమ్మల్ని క్షమించాలి సార్" అంటూ మోహన్‌కు పాదాభివందనం చేశారు.

పావనిది, రాజేష్‌ది పెద్ద, పెద్ద ఫోటోలు వరండాలో గోడకు తగిలించారు.

ఫోటోల మధ్య ఆ రోజు డేట్ వేసి "ఈ రోజు నుండి ఈ ఇరువురి ఆత్మశాంతి కోసం ఈ కాలేజీలో రాగింగ్ నిషేధించబడింద"న్న బోర్డు వేలాడదీసి రెండు ఫోటోలకు దండలు వేశారు.

"ఇప్పటినుండి ప్రతి సంవత్సరం ఫస్ట్‌క్లాసు తెచ్చుకున్న విద్యార్థులకు "పావని, రాజేష్" అవార్డు ఇవ్వబడుతుంది" అని ప్రకటించారు.

కరతాళధ్వనులు మిన్ను ముట్టాయి.

★

## పరిచయం



పూర్తిపేరు: కామినేని కృష్ణకుమారి
భర్తపేరు: కామినేని నాగేశ్వరరావు
జన్మస్థలం: కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకాలోని యలమర్రు.
ప్రస్తుతం: బాన్సువాడ (జిల్లా నిజామాబాదు)

1974లో ఆంధ్రభూమి వారపత్రికలో "కడుపుతీపి" అనే కథకు ప్రథమ బహుమతి లభించింది.

నా కథలను శ్రద్ధగా పోస్టుచేసి పెట్టే శ్రీవారికి నాకథకు బహుమతినిచ్చి ప్రోత్సహించిన 'అమృత్ కిరణ్' ఎడిటర్‌గారికి, నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా ఈ కథ చదివి ప్రతి విద్యార్థి రాక్షసత్వంగా రాగింగ్ చేయడం మానుకోవాలని ఆశిస్తూ...

-కామినేని కృష్ణకుమారి